# CLASS-10-PS- PHYSICS - IMPORTANT QUESTIONS - for MARCH-2015

## 01. ఉష్ణం

**1 MARK Questions:**

**1.** $40^{o}C$ ను కెల్విన్ మానములోనికి మార్చండి.

**2.** ఫ్రిజ్ నుండి బయటకు తీసిన పుచ్చకాయ ఎక్కువ సమయంపాటు చల్లగా ఉండడంలో విశిష్టోష్ణం పాత్రను వివరించండి. nagamurthy.weebly.com

3. ఉష్ణ సమతాస్థితి అనగా నేమి?

4. ఉష్ణము, ఉష్ణోగ్రతల మధ్య భేదాలను వ్రాయండి.

5. ఆంతరిక శక్తిని నిర్వచించండి.

**6.** సమోసా బయటకు చల్లగా ఉన్నప్పటికీ లోపల వేడిగా ఉంటుంది. ఎందుకు?

**7.** డ్యూ మరియు ఫాగ్‌ల మధ్య భేదాలు తెల్పండి.

**2 MARKS Questions:**

**8.** $20^{o}C$ ఉష్ణోగ్రత గల 50గ్రాముల నీటిని, $40^{o}C$ ఉష్ణోగ్రత గల 50గ్రాముల నీటికి కలిపితే మిశ్రమము ఫలిత ఉష్ణోగ్రత ఎంత ఉంటుంది?

**9.** వేసవి రోజుల్లో కుక్కలు నాలుకను బయటకు చాచి ఉంచడానికి (panting) గల కారణాన్ని భాష్పీభవనం భావనతో వివరించండి.

10. కూల్ డ్రింక్ సీసా బయటి ఉపరితలంపై తుషారం ఎందుకు ఏర్పడుతుంది?

**11.** భాష్పీభవనం, మరగడం మధ్య భేదాలను తెల్పండి.

**12.** భాష్పీభవనానికి , మరగడానికి గల తేడాను మీ స్నేహితుడు గుర్తించలేకపోయాడు. అతను ఆ తేడాను గుర్తించడానికి కొన్ని ప్రశ్నలు అడగండి.

13. మీరు చల్లని నీటితో స్నానం చేసినా, స్నానం చేసిన తర్వాత స్నానాల గదిలో అలాగే ఉంటే వేడిగా అనిపిస్తుంది. ఎందుకు?

**14.** విశిష్టోష్ణం అనగా నేమి? C.G.S. మరియు M.K.S. పద్ధతులలో ప్రమాణాలు తెల్పండి.

**4 MARKS Questions:**

**15.** ఘనపదార్థ విశిష్టోష్ణాన్ని ప్రయోగపూర్వకంగా కనుగొనే విధానాన్ని వివరించండి.

**16.** భాష్పీభవనం అనేది ద్రవ ఉపరితలం, పరిసరాలలో ఉన్న గాలిలోని ద్రవ భాష్పం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుందని నిరూపించడానికి ఒక ప్రయోగాన్ని వివరించండి.

17. క్రింది పదాలను నిర్వచించండి.

(i) ద్రవీభవనం (ii) ఘనీభవనం

(iii) సాంద్రీకరణం (iv) ఉత్పతనము

18. వేర్వేరు పదార్థాలు వేర్వేరుగా ఉష్ణాన్ని స్వీకరిస్తాయని నిరూపించే ఉపయోగాన్ని వివరించండి.

## 07. మానవుని కన్ను

**1 MARK Questions:**

**1.** తెల్ల కాగితానికి నూనె పూస్తే అది పాక్షిక పారదర్శక పదార్థంగా పనిచేస్తుంది. ఎందుకు?

2. దీర్ఘ దృష్టి గల వ్యక్తికి డాక్టర్ 100cm నాభ్యంతరం గల కటకాన్ని వాడమని చెప్పారు. కనిష్ఠ దూరబిందువు దూరాన్ని, కటక సామర్థ్యాన్ని కనుగొనండి.

3. కటక సామర్థ్యం అనగా నేమి?

**4.** డాక్టర్ 4D కటకాన్ని వాడమని సలహా ఇచ్చారు. ఆ కటక నాభ్యతరం ఎంత?

**5.** సపష్ట దృష్టి కనీస దూరం అంటే ఏమిటి?

6. విక్షేపణమును నిర్వచించండి.

**7.** విమానంలో ప్రయాణించే వ్యక్తికి ఇంద్ర ధనుస్సు ఏ ఆకారంలో కనబడుతుంది?

**2 MARKS Questions:**

**8.** ఇంద్ర ధనుస్సు ఏర్పడే విధానాన్ని వివరించండి.

**9.** ఆకాశం నీలి రంగులో కనబడడానికి గల కారణాలను వివరించండి.

10. కృత్రిమ ఇంద్ర ధనుస్సును పొందే విధానాన్ని రెండు కృత్యాల ద్వారా వివరించండి.

**11.** కంటిలో సిలియరి కండరాల పనితీరును మీరు ఏ విధంగా అభినందిస్తారు?

**12.** ఒక్కొక్కసారి ఆకాశం తెలుపు రంగులో కనబడుతుంది. ఎందుకు?

13. $A=60^{o}$ ల పట్టక కోణం గల పట్టకం యొక్క కనిష్ఠ విచలన కోణం 30 $^{o}$. అయితే పట్టక తయారీకి వినియోగించిన పదార్థ వక్రీభవన గుణకం కనుగొనండి.

**14.** సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో సూర్యుడు ఎర్రగా కనిపిస్తాడు. ఎందుకు?

**4 MARKS Questions:**

15. పట్టక పదార్థ వక్రీభవన గుణకాన్ని ప్రయోగ పూర్వకంగా మీరు ఎలా కనుగొంటారు?

**16.** దృష్టి దోషాలు ఏవి? వాటిని ఎలా సవరిస్తారు? వివరించండి.

**17.** పట్టక వక్రీభవన గుణకానికి సూత్రాన్ని ఉత్పాదించండి.

18. మానవుని కంటి నిర్మాణాన్ని వర్ణించండి.

**5 MARKS Questions:**

19. మానవుని కన్ను పటాన్ని గీచి భాగాలు గుర్తించండి.

## 11. విద్యుత్ ప్రవాహం

**1 MARK Questions:**

1. 1 KWH ను జౌళ్ళలో తెల్పండి.

**2.** ఇండ్లలో ఫ్యూజ్‌ను ఎందుకు వాడతాము?

**3.** కాపర్ కంటే సిల్వర్ మంచి విద్యుత్ వాహకము. అయితే విద్యుత్ తీగలలో కాపర్‌ను వాడతాం.ఎందుకు?

4. ఇళ్ళలో బల్బు, ఫ్యాన్ వంటి విద్యుత్ పరికరాలను శ్రేణి పద్ధతిలో కలపము. ఎందుకు?

**5.** బల్బు ఫిలమెంట్ తయారీకి టంగ్‌స్టన్‌ను ఉపయోగిస్తారు. ఎందుకు?

**6.** గృహాలలో విద్యుత్ పరికరాలను సమాంతరంగా కలుపుతారు. ఎందుకు?nagamurthy.weebly.com

7. ఈ క్రింది వాటి సంకేతాలను గీయండి.
   (a) బ్యాటరీ (b) ఫ్యూజ్

**2 MARKS Questions:**

**8.** విద్యుచ్ఛాలక బలం, emf ల మధ్య భేదాలను వ్రాయండి.

9. వాహక నిరోధం ఉష్ణోగ్రతపై ఆధారపడుతుందని నీవెలా నిరూపిస్తావు?

**10.** ఎలక్ట్రిక్ షాక్ అనగా నేమి?అది ఎలా సంభవిస్తుంది?

**11.** ఇంటికి వచ్చే కరెంట్ ఓవర్‌లోడ్ గూర్చి వివరించండి.

12. ఓమీయ, అఓమీయ వాహకాల మధ్య తేడాలను వ్రాయండి.

13. 100Ω నిరోధం గల, ఏకరీతి మందం గల వాహకం కరిగి, మొదటి వాహకం పొడవుకు రెట్టింపు పొడవు గల వాహకంగా మారింది. క్రొత్తగా తయారైన వాహక నిరోధం ఎంత?

**14.** ఇండ్లలో వాడే విద్యుత్ పరికరాలు పాడవకుండా కాపాడడంలో వలయంలో ఫ్యూజ్ పాత్రను ఎలా అభినందిస్తారు?

**4 MARKS Questions:**

15. $R = \rho l/A$ ను ఉత్పాదించండి.

**16.** కిర్కాఫ్ నియమాలను ఉదాహరణలతో వివరించండి.

**17.** మూడు నిరోధాలను శ్రేణిలో కలిపినపుడు వాటి ఫలిత నిరోధాన్ని ఉత్పాదించండి.

18. ఒక ఇంటిలో 3 బల్బులు, 2 ఫ్యాన్‌లు ఒక టి.వి. వాడుతున్నారు. ప్రతి బల్బు 40W విద్యుత్‌ను వినియోగిస్తుంది. టి.వి.60W, ఫ్యాన్ 80W విద్యుత్‌ను వినియోగిస్తున్నాయి. సుమారు ప్రతి బల్బును 5 గంటలు, ఫ్యాన్‌ను 12 గంటలు, టి.వి.ని 5 గంటల చొప్పున ప్రతిరోజు వినియోగిస్తున్నారు. ఒక యూనిట్ కు 3-00 చొప్పు ఛార్జి చేస్తే 30 రోజులలో చెల్లించవలసిన విద్యుత్ బిల్లును లెక్కించండి.

**19.** మూడు నిరోధాలను సమాంతరంగా కలిపినపుడు వాటి ఫలిత నిరోధాన్ని ఉత్పాదించండి.

**20.** ఓమ్ నియమాన్ని తెల్పండి. దానిని సరిచూడడానికి ఏ ప్రయోగాన్ని చేయాలో వివరించండి.

## 03. కాంతి పరావర్తనం

**1 MARK Questions:**

**1.** సమతల దర్పణం +1 ఆవర్ధనం అని ఇవ్వబడినది. దీనిని బట్టి మీరు ఏమి గ్రహించారు?

**2.** వస్తువు పైనే ప్రతిబింబం ఏర్పడాలంటే పుటాకార దర్పణం ముందు వస్తువును ఎలా ఉంచాలో పటం గీచి వివరించండి.

**3.** ఆవర్ధనమును నిర్వచించండి.

**4.** ఫెర్మాట్ సూత్రమును తెల్పండి.

5. దర్పణ సూత్రమును వ్రాసి అందలి పదాలను తెల్పండి.

6. సమతల దర్పణం వల్ల ఏర్పడే ప్రతిబింబ లక్షణాలను తెల్పండి.

**7.** కుంభాకార దర్పణాన్ని మనం ఎక్కడ ఉపయోగిస్తాము?

**2 MARKS Questions:**

**8.** కాంతి పరావర్తన నియమాలను తెల్పండి.

**9.** పుటాకార దర్పణం యొక్క నాభ్యాంతరాన్ని ఎలా కనుగొంటాం?

10. నిజ ప్రతిబింబం, మిథ్యా ప్రతిబింబం మధ్య భేదాలను తెల్పండి.

11. ఇంటిలో ఉన్న స్టీలు పాత్రలు, వాటిలోని ప్రతిబింబాలు చూసిన తర్వాత 3 వ తరగతి విద్యార్థి సూర్య తన అక్క శ్రీవిద్యను కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఆ ప్రశ్నలు ఏమై ఉంటాయో ఊహించండి.

**12.** పుటాకార దర్పణం వల్ల కాంతి పరావర్తనం పొందే విధానాన్ని, టి.వి. యాంటెన్నా డిష్ ల నిర్మాణంలో ఉపయోగించిన తీరును మీరెలా అభినందిస్తారు?

**13.** సంజ్ఞా సాంప్రదాయంలోని నియమాలను తెల్పండి.

14. వాహనాల 'రియర్ వ్యూ మిర్రర్స్' గా కుంభాకార దర్పణాలనే ఎందుకు వాడతారు?

**4 MARKS Questions:**

**15.** మన దైనందిన జీవితంలో గోళాకార దర్పణాల పాత్రను మీరెలా అభినందిస్తారు?

**16.** పుటాకార దర్పణం వల్ల ఏర్పడే ప్రతిబింబ స్థానాన్ని గుర్తించడానికి అవసరమయ్యే కాంతి కిరణాలను గీయండి

**17.** 15 సెం.మీ. నాభ్యాంతరం గల కుంభాకార దర్పణం ముందు 10 సెం.మీ. దూరంలో వస్తువును ఉంచాం. ప్రతిబింబ స్థానం, ప్రతిబింబ లక్షణాలను తెల్పండి.

18. గోళాకార దర్పణాలకు సంబంధించిన, క్రింద ఇవ్వబడిన పదాలను వివరించండి.

a) దర్పణ ధృవం b) వక్రతా కేంద్రం c) నాభి
d) వక్రతా వ్యాసార్థం e) నాభ్యాంతరం f) ప్రధానాక్షం
g) వస్తు దూరం h) ప్రతిబింబ దూరం i) ఆవర్ధనం

**19.** సోలార్ కుక్కర్ ను తయారు చేయండి. తయారీ విధానాన్ని వివరించండి. nagamurthy.weebly.com

### 5 MARKS Questions:

**20.** పుటాకార దర్పణం యొక్క ప్రధానాక్షంపై వక్రతా కేంద్రానికి ఆవల వస్తువును ఉంచినపుడు ప్రతిబింబం ఏర్పడే విధానాన్ని వివరించే పటం గీయండి.

(ఈ విధమైన ప్రశ్నలలో ఒకటి తప్పక అడుగవచ్చు)

## 05. సమతలాల వద్ద వక్రీభవనం

### 1 MARK Questions:

**1.** శూన్యంలో కాంతి వేగం 3,00,000 కి.మీ./సె., వజ్రంలో కాంతి వేగం 1,24,000 కి.మీ./సె., అయిన వజ్రం వక్రీభవన గుణకాన్ని కనుగొనండి.

**2.** నీటి పరంగా గాజు వక్రీభవన గుణకం 9/8. గాజు పరంగా నీటి వక్రీభవన గుణకం ఎంత?

**3.** నక్షత్రాలు ఎందుకు మిణుకు మిణుకు మంటాయి?

4. కిరణ చిత్రాలను గీయడంలో ఫెర్మాట్ సూత్రము ప్రాముఖ్యతను మీరెలా అభినందిస్తారు?

5. సాపేక్ష వక్రీభవన గుణకం అనగా నేమి?

6. స్నెల్ సూత్రాన్ని వ్రాయండి.

**7.** సందిగ్ధ కోణం అనగానేమి?

### 2 MARKS Questions:

**8.** నీటిలో ఈదే చేపను తుపాకీతో కాల్చడం కష్టం. Why?

**9.** నీటి పరమ వక్రీభవన గుణకం 4/3. అయిన నీటి సందిగ్ధ కోణం ఎంత?

**10.** బెంజీన్ యొక్క సందిగ్ధ కోణం $42^0$. అయిన బెంజీను వక్రీభవన గుణకం ఎంత?

**11.** వజ్రం ప్రకాశించడానికి కారణం ఏమిటి? ఇందులో ఇమిడి ఉన్న అంశాన్ని మీరెలా అభినందిస్తారు?

12. మనం చలిమంట కాచుకుంటున్నపుడు మంట వెనుక భాగాన ఉన్న వస్తువులు స్వల్పంగా ఊగుతున్నట్లుగా కనిపిస్తాయి. కారణం ఏమిటి?

13. ఒకే ఆకారంలో తయారు చేయబడిన గాజు ముక్క, వజ్రాలలో వజ్రం ఎక్కువగా మెరుస్తుంది. ఎందుకు?

**14.** ప్రకాశవంతమైన ఒక లోహపు గోళాన్ని తీసికొని, క్రొవ్వొత్తి నుండి వచ్చే మసితో గోళాన్ని నల్లగా చేయండి. ఆ గోళాన్ని నీటిలో ముంచండి. గోళం ఎలా కనిపిస్తుంది? ఎందుకు?

### 4 MARKS Questions:

**15.** సంపూర్ణాంతర పరావర్తనం అనగా నేమి? ఎండమావులు ఎలా ఏర్పడతాయో వివరించండి.

**16.** $\frac{Sin\ i}{Sin\ r}$ విలువ స్థిరమని ప్రయోగపూర్వకంగా ఎలా సరి చూస్తారు?

**17.** గాజు దిమ్మెలో కాంతి వక్రీభవనం చెందే విధానాన్ని పటం గీసి వివరించండి.

18. సంపూర్ణాంతర పరావర్తనం యొక్క అనువర్తనాలేవి?

## 06. వక్రతలాల వద్ద వక్రీభవనం

### 1 MARK Questions:

**1.** మిథ్యా ప్రతిబింబాన్ని ఫోటో తీయగలమా?

2. నీటిలో నిమ్మకాయను వేస్తే ఏమవుతుంది?

**3.** కటక సూత్రాన్ని వ్రాయండి.

4. ఒక కుంభాకార కటకం మూడు వేర్వేరు పదార్థాలతో తయారు చేయబడినది. అది ఎన్ని ప్రతిబింబాలను ఏర్పరుస్తుంది?

5. సమాంతర కిరణాల మార్గంలో 2 కుంభాకార కటకాలను ఉంచి, వాటి గుండా కాంతి ప్రయాణించాక కూడా కాంతి కిరణాలు సమాంతరంగా ఉండాలంటే, ఆ కటకాలను ఏ విధంగా అమర్చాలి?

**6.** నీటిలో ఉన్న గాలి బుడగ ఎలా కనిపిస్తుంది?

7. కుంభాకార కటకముతో మిథ్యా ప్రతిబింబాన్ని ఏర్పరచాలంటే వస్తువును ఎక్కడ ఉంచాలి?

### 2 MARKS Questions:

**8.** కంచర గాడిద ఫోటో కావాలనుకున్న వ్యక్తి కెమెరా కటకానికి నల్ల చారలున్న గాజు పలకను అమర్చి తెల్ల గాడిద ఫోటోను తీశాడు. అతనికి ఏ ఫోటో లభిస్తుంది?

**9.** కటక తయారీ సూత్రాన్ని వ్రాసి, అందలి పదాలను వివరించండి.

**10.** కుంభాకార కటకాన్ని నీటిలో ఉంచినపుడు దాని నాభ్యంతరం పెరుగుతుందని ఎలా నిరూపిస్తారు.

**11.** వక్రీభవన గుణకం n=1.5 గల గాజుతో ఒక పుటాకార కుంభాకార కేంద్రీకరణ కటకం తయారు చేయబడినది. దాని నాభ్యంతరం 24 సెం.మీ., దాని వక్రతా వ్యాసార్థం ఒకటి మరొక దానికి రెట్టింపు. అయితే ఆ రెండు వక్రతా వ్యాసార్థాలను కనుగొనండి.

**12.** రెండు బిందు రూప వస్తువులు ఒకదానికొకటి 24సెం.మీ. దూరంలో ఉన్నాయి. 9 సెం.మీ. నాభ్యంతరం గల కేంద్రీకరణ కటకాన్ని వాటి మధ్య ఎక్కడ ఉంచితే వాటి రెండు ప్రతిబింబాలు ఒకే స్థానంలో ఏర్పడతాయి?

13. ఈత కొలను ఒడ్డు వెంబడి మీరు నిలబడి ఉన్నారను కుందాం. మీ స్నేహితుడు నీటిలో ఈదుతున్నాడని భావిద్దాం. మీ స్నేహితునికి మీరు ఎత్తుగా కనబడతారా? పొట్టిగా కనబడతారా? ఎందుకు?

14. వక్రీభవన గుణకం n=1.5 గల ఒక ద్వి పుటాకార కటకం గాలిలో ఉంచనడినది. కటకం యొక్క రెండు వక్రతలాల వ్యాసార్థాలు $R_1$=30సెం.మీ. $R_2$=60 సెం.మీ. అయిన ఆకటక నాభ్యంతరం ఎంత?

## 4 MARKS Questions:

**15.** కుంభాకార కటకం ముందు ఈ క్రింది స్థానాలలో వస్తువును ఉంచినపుడు ప్రతిబింబం ఏర్పడుటకు కిరణ చిత్రాలను గీయండి. ప్రతిబింబ లక్షణాలను తెల్పండి.
i) $C_2$ వద్ద ii) $F_2$ మరియు P ల మధ్య

**16.** 20 సెం.మీ.ల నాభ్యంతరం గల కేంద్రీకరణ కటకం ముందు 60 సెం.మీ.ల దూరంలో వస్తువు ఉంది. ప్రతిబింబం ఎక్కడ ఏర్పడుతుంది. దాని లక్షణాలు ఏమిటి?nagamurthy.weebly.com

17. కటకము యొక్క నాభ్యంతరాన్ని ప్రయోగపూర్వకంగా ఎలా కనుగొంటారు?

**18.** కటక సూత్రాన్ని ఉత్పాదించండి.

## 5 MARKS Questions:

**19.** కుంభాకార కటకము యొక్క ప్రధానాక్షంపై వక్రతా కేంద్రానికి ఆవల ఆస్తువును ఉంచినపుడు ప్రతిబింబం ఏర్పడుటకు సంబంధించి కిరణ చిత్రాన్ని గీయండి. (ఈ రకమైన ప్రశ్న అడుగ వచ్చు)

20. కటకములకు సంబంధించి కిరణచిత్రాలను గీయుటకు ఉపయోగపడే కిరణాలను పటము ద్వారా చూపండి.

# 12. ELECTRO MAGNETISM

## 1 MARK Questions:

1. ఆయర్‌స్టెడ్ నియమాన్ని తెల్పండి.
2. ఫారడే నియమాన్ని తెల్పండి.
**3.** లెంజ్ నియమాన్ని తెల్పండి.
4. అభివాహ సాంద్రత అనగా నేమి?
**5.** ఎలక్ట్రిక్ మోటార్ యొక్క ఉపయోగం ఏమిటి?
**6.** జనరేటర్‌ను ఎందుకు ఉపయోగిస్తారు?
7. అయస్కాంత క్షేత్రం గురించి మీకు ఏమి తెలుసు?

## 2 MARKS Questions:

8. అయస్కాంత బలరేఖలు సంవృతాలా? వివరించండి.
9. దండయస్కాంతాన్ని టి.వి. తెర వద్దకు తెచ్చినపుడు చిత్రం ఆకారం ఎందుకు మారుతుంది? వివరించండి.
10. విద్యుత్ ప్రవాహం గల తీగను అయస్కాంత క్షేత్రంలో ఉంచితే ఆ తీగపై ప్రయోగింపబడే బలాన్ని ప్రయోగ పూర్వకంగా మీరెలా సూచిస్తారు?
11. విద్యుత్ ప్రవాహం గల తీగలో అయస్కాంత క్షేత్రం ఏర్పడుతుందని ఎలా నిరూపిస్తారు?
12. మానవ జీవితాన్ని మార్చివేసిన అయస్కాంత క్షేత్రం, విద్యుత్ ప్రవాహాల మధ్యగల సంబంధాన్ని మీరెలా ప్రశంసిస్తారు?
**13.** నిత్యజీవితంలో ఫారడే నియమాల అనువర్తనాలను కొన్నింటిని తెల్పండి.
14. ఏయే పద్ధతులలో విద్యుదుత్పత్తి ద్వారా మనం ప్రకృతిని సంరక్షించుకోగలం? మీ సమాధానాన్ని సమర్థించే ఉదాహరణలను ఇవ్వండి.

## 4 MARKS Questions:

**15.** ఎలక్ట్రిక్ మాటారు పనిచేయు విధానాన్ని చక్కని పటం సహాయంతో వివరించండి.

16. శక్తి నిత్యత్వ నియమం నుండి ఫారడే విద్యుదయస్కాంత ప్రేరణ నియమాన్ని ఉత్పాదించండి.

17. ఫారడే విద్యుదయస్కాంత ప్రేరణ నియమాన్ని ఒక కృత్యం ద్వారా వివరించండి.

**18.** AC విద్యుత్ జనరేటర్ పనిచేయు విధానాన్ని చక్కని పటం సహాయముతో వివరించండి.

**19.** DC విద్యుత్ జనరేటర్ పనిచేయు విధానాన్ని చక్కని పటం సహాయముతో వివరించండి.

## 5 MARKS Questions:

**20.** ఎలక్ట్రిక్ మాటారు పనిచేయు విధానాన్ని చూపే చక్కని పటం ను గీచి భాగాలను గుర్తించండి.

**21.** విద్యుత్ జనరేటర్ పనిచేయు విధానాన్ని చూపే చక్కని పటంను గీచి భాగాలను గుర్తించండి.

**MY EXPECTATION – MAY NOT BE RELIABLE**

**MAXIMUM CHANCES**

| Chapter | 5M | 4M | 2M | 1M |
|---|---|---|---|---|
| 1 | | 4 | 2 | 1 |
| 3 | 5 | 4 | 2 | |
| 5 | | 4 | | 1 |
| 6 | | | 2 | |
| 7 | 5 | 4 | | 1 |
| 11 | | 4 | 2 | 1 |
| 12 | 5 | | 2 | |

**MAXIMUM CHANCES FOR GOOD SCORE**

**Chapters 1, 3, 7, 11**
May get 2 x 4 Marks = 8 Marks
2 x 2 Marks = 4 Marks
2 x 1 Marks = 2 Marks

**Chapters 7, 12,** Ray diagrams
Diagram 1 x 5 Marks = 5 Marks
Bits 7 x ½ Mark = 3½Marks
(Average)

If you get 2½ Marks from Chemistry part or from bit paper. (There is probability)

Total = 25 Marks

**Only from Physics** **50%** / **100%**

The numbers of most important questions are underlined for slow learners.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com